RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం

అనంతపురం
శ్రీ సత్యసాయి జిల్లా

సంపుటి : 2 సంచిక 92 శనివారం 29, నవంబర్ 2025

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



## పోలీస్ శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

- ఆ దిశగా అందరూ మెలగాలి
- క్రమం తప్పకుండా వ్యాయామం, ధ్యానం
- జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

**పుట్టపర్తి, పబ్లిక్ టుడే:** ఆరోగ్యం చక్కగా ఉన్నప్పుడే పోలీస్ శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వహించగలుగుతారని ఆ దిశగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా ఉంటూ ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం, చేసే విధంగా అలవాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ సూచించారు, జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని స్థానిక పోలీసు పరేడ్ మైదానం నందు శుక్రవారం ఉదయం ఏ.ఆర్ సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బందితో నిర్వహించిన పరేడ్ ను జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపిఎస్ తనిఖీ చేశారు,ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ...పరేడ్ అనేది క్రమ శిక్షణకు నిదర్శనం, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో పరేడ్ కి ఎంతో అవస్యకత ఉందన్నారు., సిబ్బంది విధి నిర్వహణలో తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటారని, పరేడ్ కార్యక్రమం సిబ్బంది అందరిని సమైక్యంగా చేస్తూ సమిష్టి

2 లో

## అర్జీలకు తక్షణం

# పరిష్కారం చూపండి

- పేదల కోసం చిత్తశుద్ధితో మీ బాధ్యతలు నిర్వర్తించండి.
- అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం

**పుట్టపర్తి, పబ్లిక్ టుడే:** నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శు



క్రవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ సమస్యలపై ప్రజా గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో తమ బాధ్యతలు నిర్వర్తించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు,ఒక

2 లో

## ఒకే చోట చేనేత, హస్త కళా రూపాలు,

# జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలు



- ఈ ఉత్పత్తులు ఒకేచోట విక్రయించేలా వాణిజ్య సముదాయాల ఏర్పాటు
- అరకు కాఫీ ఉత్పత్తులు కూడా లభ్యం
- దేశంలో తొలి విడతగా 5 ప్రధాన నగరాల్లో..
- ఏపీలో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఏర్పాటు
- వచ్చే నెల 20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్
- 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు
- రాష్ట్ర చేనేత మంత్రి ఎస్.సవిత

**అమరావతి, పబ్లిక్ టుడే:** ఒకే చోట ఆప్కో, లేపాక్షి, జీసీసీ ఉత్పత్తులను విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా ఆప్కో, లేపాక్షి, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తుల వాణిజ్య సముదాయాన్ని ఏర్పాటు చేయను న్నామన్నారు. ఇటువంటి వాణిజ్య సముదాయాలను తొలి విడతగా దేశంలోని అయిదు ప్రధాన నగరాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. దీనిలో భాగంగా ఏపీలో మూడు చోట్ల నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో వచ్చే నెల 20 నుంచి చేనేత, హస్త కళల ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నామన్నారు. దేశ వ్యాప్త లేపాక్షి వారోత్సవాల్లో భాగంగా ఏపీలో వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి 14వ తేదీ వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఓ హోటల్ లో ఏపీ చేనేత, హస్తకళల అభివృద్ధి గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, లేపాక్షి ఎండీ విశ్వతో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చేనేతలకు, హస్త కళాకారులకు, గిరిజనులకు ఆర్థిక భరోసాతో కూడిన జీవనం అందించడమే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళలు, అరకు కాఫీతో కూడిన జీసీసీ ఉత్పత్తులు ఒకే

2 లో

### అర్జీలకు తక్షణం

# పరిష్కారం చూపండి



(మొదటి పేజీ తరువాయి)

గ్రీవెన్స్ లో ఇచ్చిన అర్జీలు మళ్ళీ అవే అర్జీలు రిపీట్ కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కువుగా గ్రీవెన్స్ లో రెవిన్యూ సమస్యలపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటికి తక్షణం శాశ్వత పరిష్కారం చూపాలని రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు, ఈ గ్రీవెన్స్ కు ఎక్కువుగా రెవిన్యూ పరంగా ఆస్తి వివాదాలు , డ్రైనేజ్ సక్రమంగా లేదని ,కొత్త సీసీ రోడ్లు కావాలని నూతన పెన్షన్లు ,పక్కా గృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి పలువురు లబ్ధిదారులు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రభుత్వ అధికారులు కొత్త చెరువు ,బుక్క పట్నం, పుట్టపర్తి మండలాల తహాశీల్దార్లు ఎంపిడిఓలు ,ఆర్ డబ్ల్యు ఎస్ ,పంచాయతీరాజ్ , వ్యవసాయ అధికారులు ,ఉద్యానవన ,విద్యుత్తు ,డిపీఓ, డ్వామా , డిఆర్ ర్డీఏ వెలుగు, హౌసింగ్ అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,అర్జిదారులు ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**గోరంట్ల, పబ్లిక్ టుడే:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫైరోజ్ బేగం తెలిపారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఇటీవల గురైన విద్యార్థుల తో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, పాఠశాల ఆవరణంలోని వంటగదిని పరిశీలించారు, ఈ సందర్భంగా శుభ్రంగా ఉంచుకోవాలని ఎలుకలు బొద్దింకలు తిరగకుండా నాణ్యమైన భోజనాన్ని వండి పెట్టాలని సూచించారు, అదేవిధంగా ఆరోగ్య సలహాలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శృతి, ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరరావు తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఒకే చోట చేనేత, హస్త కళా రూపాలు,

# జీసీసీ ఉత్పత్తుల అమ్మకాలు



(మొదటి పేజీ తరువాయి)

వాణిజ్య సముదాయంలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా చేనేత, హస్త కళారూపాలు, అరకు కాఫీతో పాటు జీసీసీ ఉత్పత్తులు ఒకేచోట లభ్యమయ్యేలా వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. తొలి విడతగా దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, హైదరాబారాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఇటువంటి వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుంటున్నట్లు వెల్లడించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఆదేశించారు.

**20 నుంచి తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్...**

రాబోయే ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తిరుపతిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే విజయవాడ, గుంటూరు, రాజమండ్రిలో చేనేత, హస్త కళల ఎగ్జిషన్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్లకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా లక్షలాది మంది ప్రజలు తిరుపతికి తరలొస్తారన్నారు. ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే నెల 20 నుంచి జనవరి పదో తేదీ వరకూ 22 రోజుల పాటు చేనేత, హస్త కళల ఎగ్జిషన్ నిర్వహించనున్నామని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని చేనేత, లేపాక్షి అధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

**వచ్చే నెల 8 నుంచి లేపాక్షి వారోత్సవాలు....**

వచ్చే నెల ఎనిమిదో తేదీ నుంచి దేశ వ్యాప్తంగా లేపాక్షి వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో లేపాక్షి ఉత్సవాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. కడపలో జరిగే లేపాక్షి ఉత్సవాల్లో వచ్చే నెల 11వ తేదీన తాను పాల్గొనబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించే లేపాక్షి వారోత్సవాలు ఘనంగా జరిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చేనేత, లేపాక్షి అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

విధి నిర్వహణకు తోడ్పడుతుందని, సిబ్బంది పరేడ్ లో పాల్గొనేలా అలవర్చుకోవాలన్నారు, ఎస్కార్ట్ పరంగా విధులు నిర్వహించే సిబ్బంది ఎటువంటి పరిస్థితులలో కూడా ముద్దాయిలతో జతకట్టకూడదని, ఎస్కార్ట్ విధులలో నిబద్ధతగా వ్యవహరించి విధులు నిర్వర్తించాలన్నారు.

జిల్లా పోలీసులు అందరూ ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి అని, ఆరోగ్యం మెరుగదల కోసం ప్రతీరోజూ గ్రౌండు, ప్రాక్టీస్ మరవద్దు ఎస్పీ సూచించారు, మీ ఆరోగ్యం బాగున్నప్పుడే మీకుటుంబం కూడా బాగుంటుందని, సిబ్బంది అందరూ ఆరోగ్యంగా ఉండి తమ కర్తవ్యాన్ని, సమర్థవంతంగా నిర్వహించినప్పుడే సమాజం కూడా శాంతియుతంగా ఉంటుందని తెలియజేసారు, సిబ్బంది కి ఏ కష్టం వచ్చినా,విధుల్లో లేదా ఇతర విషయాల్లో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావా లన్నారు. సిబ్బంది సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని, సిబ్బందికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎస్పీ తెలియజేసారు.

ఈ పరేడ్ నందు ఎస్పీ తో పాటు, ఏ ఆర్ శ్రీనివాసులు, ఆర్ ఐ లు రవికుమార్, వలి , మహేష్ అర్ఎస్ఐలు, వీరన్న, ప్రదీప్ సింగ్, ప్రసాద్ ,ఇతర ఏ ఆర్ సిబ్బంది, హోంగార్డు లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పాల్గొన్నారు.

# బ్యాంకు డిపాజిట్లపై భారీ అవగాహన కార్యక్రమం ప్రారంభం

## - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్




**పుట్టపర్తి, పబ్లిక్ టుడే:** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చేపట్టిన 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమం ద్వారా గత పదేళ్లుగా లావాదేవీలు లేని బ్యాంకు ఖాతాల నుంచి ప్రజలు తమ డబ్బును తిరిగి పొందేలా విస్తృత అవగాహన కల్పించేందుకు ఉద్యమాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పోస్టర్లు ఆవిష్కరించడం ద్వారా ప్రారంభించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 2,88,083 లావాదేవీలు నిలిచిపోయిన ఖాతాలు ఉన్నాయని, వాటిలో ?66.95 కోట్లు అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ నిధులు సంబంధిత బ్యాంకుల హెడ్ ఆఫీసుల నుంచి ఆర్‌బీఐకి బదిలీ అయినట్లు పేర్కొన్నారు. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉన్న వారు ఆధార్, పాన్, పాస్‌పోర్ట్ ఫోటోతో సమీప బ్యాంకు శాఖను సంప్రదించి ఈ-కేవైసీ పూర్తి చేయాలి. బ్యాంకు ఖాతాలు పునరుద్ధరించబడిన తర్వాత, ఆర్‌బీఐతో పరస్పర ధృవీకరణ ప్రక్రియ అనంతరం సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి డబ్బు జమ అవుతుందన్నారు, ఖాతాదారుడు మరణించిన సందర్భంలో వారసులు డెత్ సర్టిఫికేట్, కుటుంబ సభ్యుల అంగీకార పత్రంతో పాటు బ్యాంకు కోరిన అవసరమైన ఇతర ఆధారాలను సమర్పిస్తే, అన్‌క్లెయిమ్డ్ నగదును పొందవచ్చు. కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండావినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో ఎల్డీఎం రమణకుమార్, సిపిఓ విజయకుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థినుల భద్రత, శ్రేయస్సు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం

## - కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**ధర్మవరం, నవంబరు 28, పబ్లిక్ టుడే:** ధర్మవరంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులో గల బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహం, వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యార్థినుల వసతి గదులు తదితర సౌకర్యాల స్థితిని పూర్తిగా పరిశీలించారు. విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యక్ష సంభాషణ...సందర్శనలో కలెక్టర్ హాస్టల్‌లో ఉన్న విద్యార్థినులతో స్వయంగా క్రింది అంశాలపై మాట్లాడారు, భోజనం నాణ్యతపై, వసతి గదుల శుభ్రతపై,మరుగుదొడ్ల పనితీరుపై, నీటి, కాంతి వంటి మౌలిక సదుపాయాల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థినులు ఏ ఇబ్బంది ఉన్నా నేరుగా తెలియజేయాలని, ప్రభుత్వం విద్యార్థి సంక్షేమానికి అందిస్తున్న పథకాలు, వసతి సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. "బాగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలి" అని విద్యార్థినులను ప్రోత్సహించారు, అనంతరం అధికారులతో మాట్లాడుతూ హాస్టల్‌లోని అమ్మాయిలను మన పిల్లలలా చూసుకోవాలన్నారు, విద్యార్థినుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు,రాత్రి పహారా, ప్రాంగణంలో వెలుగు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ఏ చిన్న సమస్య అయినా ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లాలన్నారు, ఆహార నాణ్యత, నీటి వ్యవస్థ, శుభ్రతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు,పాఠశాలలు, హాస్టళ్లు విద్యార్థుల రెండో ఇల్లు. ఇక్కడి ప్రతి విద్యార్థి భద్రత, సౌకర్యాలు ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యం" అని అన్నారు, ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, బీసీ సంక్షేమ శాఖ అధికారి, హాస్టల్ వార్డెన్‌లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు చెందిన అధికారులపై చర్యలు సరికాదు

## - వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి ఖండన



**అనంతపురం, పబ్లిక్ టుడే:** పోలీస్ శాఖలో నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన సిఐ శంకరయ్య ను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయడం, డిఎస్పి వెంకటేశ్వర్లు విఆర్ కు అకారణంగా పంపడం సరికాదని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో అధికారులపై చర్యలు తీసుకున్న విధానాన్ని తప్పు పట్టారు. కోటమి నాయకులు చేసే అవినీతి ఆక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి అధికారులపై మచ్చలు వేయడం సరికాదన్నారు. పోలీసులు శాంతి భద్రతల శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో నిజాయితీగా నిక్కిచ్చిగా పనిచేసే అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వా చర్యలు ఉన్నాయని ఆరోపించారు. కేవలం బడుగు బలహీన వర్గాలకు చెందిన అధికారుల నే టార్గెట్ చేసి విఆర్ కు పంపడం మంచి పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వము తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పినట్లు వినకపోవడం, వారి అవినీతి ఆక్రమాలకు వంత పడకపోవడం వల్లనే సీఐ శంకరయ్య ను సర్వీస్ నుంచి డిస్మిస్యల్ చేయడం చాలా దారుణం అన్నారు. మరియు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు నిజాయితీ అధికారిని విఆర్ కు పంపడం తగదన్నారు. మీ అవినీతి అక్రమాలకు పోలీసులను ఇతర శాఖల అధికారులను బలి పశువులను చేయడం కూడా కూటమి ప్రభుత్వానికి తగదన్నారు. నిజాయితీ అధికారుల వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మీ అక్రమాలకు అధికారులను బలి చేయవద్దని హితువు పలికారు. ఇలాంటి చర్యలకు పాల్పడి అధికారుల్లో ఉన్న ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయద్దని అన్నారు. ఇకనైనా బడుగు బలహీన వర్గాలకు చెందిన నిజాయితీ అధికారుల జోలికి రావద్దని, ఇది ప్రజల గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వానికి ఆయన సూచించారు.

# గ్రామీణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ముఖ్యం




**గుడిబండ పబ్లిక్ టుడే..** గ్రామీణ ప్రాంతాల్లో అపరిశుభ్రత లేకుండా ఎప్పటికప్పుడు నిస్వార్థంగా పారిశుద్ధ్య కార్మికులు తమ విధులను నిస్వార్థంగా నిర్వహిస్తుంటారని.గ్రామీణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత ప్రాముఖ్యమని ఎంపీడీవో కేశవరెడ్డి . డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్. గుడిబండ గ్రామపంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్. లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన స్వచ్ఛభారత్ పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ తరగతులు నిర్వహించిన విషయం విధితమే. ఈ కార్యక్రమం శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో కేశవరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ పెనుగొండ పంచాయతీ సెక్రటరీ రెడ్డి ప్రకాష్ లు పాల్గొని పారిశుధ్య కార్మికుల విధి విధానాలు వారి కర్తవ్యాలు మొదలైన అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిరోజు ఆయా గ్రామాలకు సంబంధించిన పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన స్వచ్ఛ భారత్ మిషన్ వాహనాల్లో ఆయా గ్రామాల్లోని చెత్తాచెదారాన్ని సేకరించి చెత్తతో సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని వారు కోరారు. పారిశుద్ధ్య కార్మికులు ఆయా గ్రామాల్లో సేకరించిన చెత్తాచెదారాన్ని చెత్తతో సంపద తయారీ కేంద్రాలకు తరలించి అక్కడ ప్రభుత్వం సూచనల మేరకు ఎరువులను తయారు చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి సందర్భంగా కోరారు.

# అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి, జ్యోతిరావు పూలే


**పుట్టపర్తి, పబ్లిక్ టుడే :** పుట్టపర్తి కేంద్రం ఐద్వా మహిళా సంఘం కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు అంకె ముత్యాలు, బ్యాల్ల అంజి స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసి మహాత్మ జ్యోతిరావు పూలే గురించి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న జన్మించి,1890 నవంబర్28న మరణించాడని ఆ కాలంనాటికి ఇంకా శాస్త్ర సాంకేతికత అందుబాటులోకి రాలేదని కింది వర్గాల చరిత్రను గానీ వారి సమాచారాన్ని గాని నమోదు చేసిన వాళ్లెవరూ లేరని.ఆ అడవిలోనే చేతిలో విద్య అనే జ్యోతిని పెట్టుకుని భవిష్యత్తరాల కోసం కొత్తదారిని నిర్మించాడు పూలే. తరువాత అంబేద్కర్ అదే దారిలో నడిచాడని . పూలే ఆశయాలను రాజ్యాంగ బద్ధం చేసి ఈ దేశంలో తరతరాలుగా అణిచివేతలో ఉన్న ప్రజలకు అన్ని రకాల హక్కులను ప్రసాదించగలిగాడన్నారు, స్త్రీలు చదువుకోవటాన్ని ధర్మశాస్త్రాలు ఒప్పుకోవని, వారు చదువుకుంటే సమాజానికి కీడు దాపురిస్తుందని ఆనాటి పండితులు ప్రచారం చేసేవారు.అమాయకులైన ప్రజలు నమ్మేవారని, స్త్రీలతో పాటు



శూద్రుల,అతిశూద్రుల పరిస్థితి కూడా ఇదే.చదువు లేకపోవటంవల్లనే పైన ఉన్న వర్గాలు ఈ ప్రజలను మోసం చేస్తున్నాయన్న సంగతిని తన జీవితానుభవాల ద్వారా పూలే గుర్తించాడు.మతసాహిత్యాన్ని విమర్శనాత్మ కంగా అధ్యయనం చేసాడు.ఈ క్రమంలోనే "స్త్రీలను అణిచివేయాలనే దృక్పథంతోనే దుర్మార్గులు, స్వార్థపరులైన స్మృతికారులు అన్యాయమైన, అసంబద్ధమైన విషయాలను చేర్చి ధర్మశాస్త్రాలు రాసారు" అనే విలువైన పరిశీలన చేసాడన్నారు,కుటుంబం మారాలంటే స్త్రీ చదువు కోవాలని భావించిన పూలే 1848లో మొట్టమొదటి అతిశూద్ర బాలికల పాఠశాల ప్రారంభించాడు.ఆ రోజుల్లో ఆడవాళ్లు చదువుకోవడం నిషిద్ధం కాబట్టి మహిళా ఉపాధ్యాయులు అందుబాటులో లేరు. ఈ కారణంగా మొదట తన భార్య సావిత్రిభాయికి చదువు నేర్పి ఆమెతో ఆడపిల్లలకు చదువు చెప్పించాడు. ఆ రకంగా ఈ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రీభాయి పూలే నిలిచింది. ఒకపక్క తాను స్వయంగా పాఠశాలలు నడుపుతూనే మరోపక్క కింది వర్గాల ప్రజల చదువు కోసం బ్రిటీష్ ప్రభుత్వం శ్రద్ధ వహించవల్సిందిగా కోరుతూ అనేక విజ్ఞాపన పత్రాలను సమర్పించేవాడు. రైతుల,కార్మికుల గురించి కూడా ఆనాటికి చాలా ముందుచూపుతో కూడిన ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుంచేవాడు. ఈ క్రమంలోనే హంటర్ కమిషన్ కు తాను అందజేసిన మెమోరాండంలో ప్రాథమిక విద్యాప్రాధాన్యాన్ని అద్భుతంగా వివరించాడు. పూలే కృషి తదనంతరకాలంలో అంబేద్కర్ రూపంలో చాలా సమర్థవంతంగా కొనసాగింది.ఆ స్ఫూర్తి ఆనాడే కాదు, ఈనాటికీ కొనసాగుతూనే ఉంటుంది అని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకురాలు , మరియు ఆఫీస్ కార్యదర్శి సిద్దు, నబి ,మున్న తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ, వ్యక్తిగత గొడవలూ

# పరిటాల సునీతకు ఆపాదిస్తారా




**రామగిరి,పబ్లిక్ టుడే :** రాప్తాడు నియోజకవర్గంలో ఏ ఇంట్లో గొడవ జరిగినా.. ఎవరు వ్యక్తిగతంగా గొడవ పడ్డా దానిని పరిటాల సునీతకు ఆపాదిస్తున్నారని రామగిరి మండల టీడీపీ నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కరపత్రిక (సాక్షి) లో వచ్చిన కథనం మీద వారు తీవ్రంగా స్పందించారు. మంగాపురంలో అంగన్వాడీ హెల్పర్ ఇంద్రజపై దాడి చేశారని.. ఆమెను రాజీనామా చేయాలని టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారంటూ చేసిన ఆరోపణల మీద వారు ఘాటుగా స్పందించారు. గ్రామంలో గొల్ల ఇంద్రజ, గొళ్ల శ్రీనివాసులు కుమారుడు గొల్ల విష్ణు కుటుంబానికి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయన్నారు. ఈనేపథ్యంలో ఇటీవల రెండు కుటుంబాల వారు గొడవలు పడ్డారన్నారు. అయితే ఇదంతా టీడీపీ నాయకులు అంగన్వాడీ హెల్పర్ పోస్టు కోసం చేశారని.. సాక్షిలో కథనం వండి వార్చారన్నారు. పైగా దీనిని మహిళపై జరిగిన దాడిగా ఎలా చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి దానిని ఎమ్మెల్యే పరిటాల సునీత, ఆమె కుమారుడు శ్రీరామ్ కు అంటగడుతూ దుష్ప్రచారం చేయడం పరిపాటిగా మారిందన్నారు. గతంలో కూడా ఏడుగుర్రాలపల్లిలో ఒక దళిత బాలికపై దారుణం జరిగితే.. దానిని కూడా పరిటాల సునీత వర్గీయులంటూ విష ప్రచారం చేశారన్నారు. ఆ బాలిక కుటుంబంపై గత వైసీపీ ప్రభుత్వం నుంచే దాడి జరిగిందన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు పరిటాల కుటుంబం పై దుష్ప్రచారం చేశారన్నారు. ఈ కేసులో పోలీసులు నిందితులందర్నీ అరెస్ట్ చేశారన్నారు. అలాగే పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటనను కూడా తమ రాజకీయాలకు వాడుకుంటూ పైశాచిక ఆనందం పొందారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎన్ని అరాచకాలు జరిగాయో అందరికీ తెలుసన్నారు. చిన్న మాట మాట్లాడినా.. లేదా చేయని వాటికి కూడా బీసీలు, ఎస్సీలపై దాడులు చేశారని.. అక్రమ కేసులు పెట్టించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా పార్టీలతో సంబంధం లేకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి సోదరులు గత ఐదేళ్లలో చేసిన దుర్మార్గాలను ప్రజలెవరు మర్చిపోలేదన్నారు. ప్రతి చిన్న విషయానికి పరిటాల కుటుంబాన్ని బాధ్యుల్ని చేస్తూ ప్రకాష్ రెడ్డి అతని బ్యాచ్, వారి కర పత్రిక చేస్తున్న విష ప్రచారాలను ఇప్పటికైనా మానుకోవాలని.. లేకుండా మీకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## మడకశిరకు రెవిన్యూ డివిజన్
# మంజూరుపై సంబరాలు



**అమరాపురం, పబ్లిక్ టుడే :** శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని మంజూరు చేయడం పట్ల మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలానికి చెందిన తెలుగు తమ్ముళ్లు మండల కన్వీనర్ కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మాజీ కన్వీనర్ శివరుద్రప్ప ప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చొరవతో మడకశిరకు రెవిన్యూ డివిజన్ రావడం చాలా సంతోషలమైన విషయమని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మండల కన్వీనర్ కృష్ణమూర్తి తో పాటు సింగల్ విండో అధ్యక్షులు గణేష్ మరియు మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప తదితరులు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కదిరిలో ప్రజాదర్బార్
# గ్రీవెన్స్ కు విశేష స్పందన



**కదిరి, పబ్లిక్ టుడే:** కదిరి పట్టణం లోని ఎల్ ఐ సి ఆఫీస్ వెనుకల మున్సిపల్ వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో మున్సిపల్ 4,5,6,7,8,31 వార్డులకు సంబంధించిన ప్రజాదర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని సమస్యల పై వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారు వచ్చిన సమస్య గురించి అడిగి తెలుసుకుంటూ వారి అర్జీలు స్వీకరిస్తూ గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను అక్కడికి అక్కడే పరిష్కరించాలని ఆయా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ,ప్రజలతో మమకమై ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, స్వచ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ మురళి కృష్ణ,పట్టణ అధ్యకుడు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కమిషన్ డైరెక్టర్ పర్వీన్ బాను, మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా, వైస్ ఛైర్మన్లు రాజశేఖర్ ఆచారి ,షేగు బాబయ్య,వార్డు కౌన్సిలర్లు, స్థానిక వార్డుల కౌన్సిలర్లు,వార్డు ఇంచార్జీలు, క్లస్టర్, యూనిట్,బూత్ యూనిట్ ఇంచార్జీలు,టీడీపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## చిల్ల కొండాయపల్లిలో
# రగులుతున్న రస్తావివాదం



**తాడిమర్రి పబ్లిక్ టుడే :** మండల పరిధిలోని చిల్ల కొండయ్య పల్లి గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి ర స్తా వివాదం చోటుచేసుకుంది. అసలే అది ఫ్యాక్షన్ గ్రామం గత కొంతకాలం నుంచి గ్రామంలో ఎలాంటి తగాదాలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవనం కొనసాగిస్తున్నారు . ఇలాంటి తరుణంలో గ్రామంలో ర స్తా వివాదం తలెత్తింది. దాదాపు 100 మంది రైతులు గడచిన 50 సంవత్సరాలుగా వాడుతున్న రహదారిని తమదంటూ గ్రామంలోని ఓ రైతు అడ్డుకోవడం శోచనీయమని బాధిత రైతులు తెలుపుతున్నారు. దారికి అడ్డుగా జెసిబి తో గుంతలు తీయించి కంప వేయించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ పోలీస్ సిబ్బంది గ్రామానికి వెళ్లి కొలతలు నిర్వహించి దారిని మూసి వేయ రాదని హెచ్చరించి తిరిగి దారిని పునరుద్ధరించి వచ్చారు. అయితే రెవెన్యూ అధికారులు తిరిగి వచ్చారో లేదో మళ్లీ దారికి అడ్డుగా కంప వేసి గుంతలు తీశారని భాది త రైతులు తెలుపుతున్నారు .దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు . అయితే ఆ రైతు రెవెన్యూ అధికారుల చర్యలు ధిక్కరించి మరలాఆధారిని మూసివేయడం చూస్తుంటే రాజకీయ జోక్యం ఏమైనా ఉందా అనే అనుమానం కలిగిస్తోంది నిబంధనల ప్రకారం రెవెన్యూ సిబ్బంది దారి పునరుద్ధరిం చడంలో భాగంగా అడ్డు కుంటున్న వారిపై పోలీసులకు బాధిత రైతులు ఫిర్యాదు చేయవలసి ఉంది. కానీ బాధిత రైతులుపోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం విచిత్రంగా ఉంది.దారి సమస్య అలాగే నిలిచి పోయిందని కొంతమంది రైతులు చెబుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగేకొనసాగితే తిరిగి గ్రామంలో అల్లర్లు చెలరేగుతాయేమోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నామని చెప్పుకుం టున్నారు. రెవెన్యూ పోలీస్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కరించాలని చిల్ల కొండయ్య పల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

# అంతర్ పంటల సాగుతో అధిక లాభాలు

### - వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మానాయక్



**బత్తలపల్లి, నవంబర్ 28 పబ్లిక్ టుడే:** మండలంలోని రైతులు అంతర్ పంటల మీద దృష్టి పెట్టి అంతర్ పంటలను సాగుతో అధిక లాభాలను పొందవచ్చునని ధర్మవరం వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మానాయక్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గంటాపురం గ్రామంలో రైతన్నల కోసం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం వ్యవసాయ శాఖ సంచాలకులు లక్ష్మానాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలనుసారం ఈ నెల 24వ తేదీ నుంచి 29 తేదీ వరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని అన్ని మండలాలలో రైతు సేవ కేంద్ర సిబ్బంది,టీం లీడర్ గా ఉంటూ వ్యవసాయ అనుబంధ,అనుబంధ శాఖల అధికారులతో ఇంటింటా సర్వే, వారోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. రైతులు ఒకే పంటపైన దృష్టి పెట్టకుండా వివిధ రకాల పంటలను తెలిపారు. రైతులు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులను వాడడం తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడకం వల్ల దిగుబడులను అత్యధికంగా దిగుబడులను సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్లను 90 శాతం సబ్సిడీతో పొందాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాల లోపు ఉన్న వారికి వంద శాతం సబ్సిడీతో పొందవచ్చునన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వివిధ పథకాల ద్వారా రైతులకు లబ్ధి చేకూరుతోందన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారులు,రైతు సేవా కేంద్ర సిబ్బంది, వ్యవసాయ అనుబంధ అధికారులందరూ రేపటిలోగా వంద శాతం రైతు కుటుంబాలను ఏపీ ఎయిమ్స్ యాప్ నందు కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిచేయాలన్నారు. రైతులు పెట్టుబడులు తగ్గించి అన్ని పంటల యందు మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో ఓబిరెడ్డితో పాటు ఏఈఓ శ్రీనివాసులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఓబులమ్మ రైతులు పాల్గొన్నారు.

## పరిటాల సునీతను కలిసిన ఏ. జి. పి. సుబ్బారావు




**ధర్మవరం, పబ్లిక్ టుడే :** వెంకటాపురం గ్రామంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరియు ధర్మవరం టిడిపి పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ధర్మవరం సీనియర్ అండ్ జూనియర్ కోర్టు నందు ఏ.జి.పి (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) గా శ్రీ ఎంపీ సుబ్బారావు నియమితులయ్యారు తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ధర్మవరం టిడిపి పార్టీ ఇన్చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు గత 26 సంవత్సరాలు నుంచి ధర్మవరం కోర్టు నందు న్యాయవాదిగా సివిల్ మరియు క్రిమినల్ కేసుల నందు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ సాబ్, ప్రసాద్, బాబు, మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగినది

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**కదిరి, పబ్లిక్ టుడే:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకల సందర్భంగా మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు , ఈ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ , స్వచ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తుమ్మల వాసులకు రైల్వే అండర్ బ్రిడ్జి కష్టాలు



**ధర్మవరం రూరల్, పబ్లిక్ టుడే:** ధర్మవరం మండలం తుమ్మల గ్రామం పరిధిలోని రైల్వే లెవెల్ క్రాసింగ్ 7 ( ఎల్ సి నెంబర్ . 7) దగ్గర నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిలో దాదాపు 15 అడుగుల మేర నీళ్లు నిలబడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 100 ఎకరాల వరి పొలం కు వెళ్లాలంటే రైతులు నీటిలో వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గేదెలు ఆవులు తదితర మేత కోసం ప్రతినిత్యం రైల్వే అండర్ బ్రిడ్జి నీటిలో వెళ్లలేక మరణిస్తున్నాయి. శుక్రవారం మేతకు వెళ్లిన గేదె నీటిలో ఈదలేక మరణించింది. రైల్వే అధికారులు నిర్లక్ష్యం వలన గేద మరణించడంతో దాదాపు లక్ష రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు బాలి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు.

# ఇది రైతు, ప్రజా ప్రభుత్వం

## - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి, పబ్లిక్ టుడే:** రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమనీ పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయంలో శుక్రవారం సుమారు 140 మంది రైతులకు 280 బస్తాల యూరియాను నియోజవర్గ టీడీపీ బాధ్యులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈసారి వర్షాలు బాగా కురవడంతో అన్ని చెరువుల్లో నీరు సంవృద్ధిగా ఉన్నాయని రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకుని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతుకు సరిపడే ఎరువులు ప్రభుత్వం వద్ద నిల్వలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రతి రైతుకు యూరియా ప్రభుత్వం సహకార సొసైటీల ద్వారా అందిస్తుందని పేర్కొన్నారు. ఒకొక్క యూరియా బస్తా ధర రూ.266.50ల ప్రభుత్వ రాయితీ తో ప్రభుత్వం రైతులకు అందజేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను గుర్తు పెట్టుకోవాలని కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టారని గుర్తు చేశారు. రైతులకు అండగా నిలిచే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏటా రూ.20 వేలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినందుకు ఇప్పటికే పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులకు రెండు విడతలుగా ఒకొక్క రైతుకు రూ.14వేలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ఇదే మంచి రైతు ప్రభుత్వం అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు .ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సహకార సొసైటీ అధ్యక్షులు ముమ్మునేని వెంకటరాముడు ,బ్యాంకు సీఈఓ రవిశంకర్ రెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు కోసమే

# కోటి సంతకాల సేకరణ

## - శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్



**గోరంట్ల, పబ్లిక్ టుడే:** కోటి సంతకాలు పేదల బతుకు తలరాతలు, భావితరాలకు వైద్య విద్య భారమై దూరం కాకూడదనే సదుద్దేశ్యంతో కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ తెలిపారు,ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ లో పొప్పనపల్లి తాండ,కాటేపల్లి, రాగి మేకలపల్లి, సామలపల్లి, గ్రామాల ప్రజలతో కలిసి,మండల వైసీపీ నాయకుల అధ్వర్యంలో ఉషశ్రీచరణ్ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించడంతో పాటు, పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు వైఎస్ జగన్ పాలనలో రూ.8 వేల కోట్లతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి రూ.3 వేల కోట్లు ఖర్చు చేశారని గుర్తు చేశారు. వైసీపీ హయాంలోనే ఏడు మెడికల్ కళాశాలల పూర్తి చేసి ఐదింట్లో తరగతులు ప్రారంభించారని, మిగిలిన కళాశాలలు నిర్మాణంలో ఉన్నాయన్నారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 10 మెడికల్ కళాశాలలను తన వాళ్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని చెప్పారు. పీపీపీ అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ కాదని,ప్రజాధనాన్ని పీల్చిపిప్పి చేసి పిండుకోవడమే అనేది చంద్రబాబు విధానమని తెలిపారు,మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు పెద్ద ఎత్తున నష్టపోతారన్నారు. ప్రభుత్వ మెడలు వంచేందుకు వామపక్షాలు, ప్రజా సంఘాలు, మేధావులు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నామని తెలిపారు,

ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి ఫక్రోద్దిన్ సాబ్,గంపల వెంకట రమణ రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఆర్ వెంకట రెడ్డి, రఘు రామిరెడ్డి,జయ చంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ ప్రమీల మూర్తి,ఖాన్ బ్రదర్స్,వానవోలు నారాయణ,డ్రైవర్ నాగరాజు,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి తో పాటు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూదిలి లో రైతన్న- మీ కోసం కార్యక్రమం

**గోరంట్ల, పబ్లిక్ టుడే:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలం లోని బూదిలి గ్రామాలలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాపకంగా చేపట్టిన అన్నధాత సుఖీభవ లబ్ధిదారులతో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, కూటమి ప్రభుత్వంలోనే రైతులకు సబ్సిడీ పనిముట్లపై రైతులకు అన్ని రకాల ఎరువులు అందించడం జరుగుతుందని తెలిపారు,

ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళ డైరెక్టర్ పులేరు సోమశేఖర్,మాజీ ఎంపీపీ నిమ్మల విధ్యా ధరణి, సర్పంచ్ సరోజ నాగేనాయక్ ,బూదిలి టీడీపీ నాయకులు ప్రభు శంకర్,రామచంద్ర, బ్రహ్మయ్య,రామ్ భూపాలరెడ్డి,రవి, ఈడిగ కుమార్ గౌడ్,విక్రమ్, అచ్యుత్, రోహిత్, అనుమోలు హరి, వృషభ దేవుడు, ప్రకాష్. చాంద్ భాష, బొబ్బిలి రామ్మోహన్, గంగంపల్లి సుభహన్, షబ్బీర్,జీనా, బయప్ప, బల్లు,భరకత్,ఈశ్వర్, అంజి,క్లస్టర్ ఇంచార్జ్ యూనిట్ ఇంచార్జ్ బూత్ ఇంచార్జ్ లు గోరంట్ల మండలనాయకులు, ,మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేనేతల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది

### - కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

**పుట్టపర్తి, పబ్లిక్ టుడే:** ధర్మవరంలోని జేఆర్ సిల్క్స్ మరియు జానకి హ్యాండ్లూమ్స్ యూనిట్లను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన పవర్లూమ్స్ యంత్రాల పనితీరును, పట్టు చీరల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. చేనేత రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు సమర్థంగా వినియోగించు కుని చేనేత కార్మికులు



అభివృద్ధి చెందాలని సూచించారు. ధర్మవరంలో పట్టు చీరల తయారీకి ఉన్న ఖ్యాతిని మరింత పెంచేందుకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని యాజమాన్యానికి ఆదేశించారు.అదే విధంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు, మార్కెట్ అవకాశాలు, ఉత్పత్తి ప్రోత్సాహానికి అవసరమైన ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై వివరంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత %ు% జౌళి సంక్షేమ శాఖ అధికారి రామకృష్ణ, జేఆర్ సిల్క్స్ యాజమాన్యం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారి అక్షిత్‌కు కొత్త జీవం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్ సహాయంతో విజయవంతమైన శస్త్రచికిత్స

**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ధర్మవరం నియోజకవర్గం లోని ముదిగుబ్బ మండలం గుంజేపల్లి గ్రామానికి చెందిన కణం విశ్వనాథ్ కి ఇద్దరు కవల పిల్లలు. ఇద్దరిలో ఒక బాలుడు పూర్తిగా ఆరోగ్యంగా ఉండగా, చిన్నారి అక్షిత్ పుట్టుకతోనే రెండు కాళ్లు పనిచేయని పరిస్థితిలో జన్మించాడు. పుట్టినప్పటి నుండి కాళ్లు నిశ్చలంగా ఉండడంతో నడవలేని స్థితి నెలకొంది.

కుటుంబం అనేక చోట్ల చికిత్స కోసం దర్శించుకున్నా పెద్దగా మార్పు లేక, తీవ్ర నిస్సహాయ స్థితిలో జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ బాధను వివరించి, ఆశ్రయం కోసం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని ప్రత్యక్షంగా సంప్రదించారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సత్య కుమార్ యాదవ్ హృదయ పూర్వకంగా స్పందించారు. చిన్నారి వైద్య వివరాలను స్వయంగా పరిశీలించి, వెంటనే తిరుపతిలోని బర్డ్ ప్రత్యేక వైద్యశాల వైద్యులతో మాట్లాడారు. అత్యవసర శస్త్రచికిత్స చేయించేందుకు అవసరమైన విధంగా అన్ని ఏర్పాట్లు చేయించి, బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. మంత్రివర్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైంది. ప్రస్తుతం చిన్నారి అక్షిత్ ఆరోగ్యంగా కోలుకుని ఇంటికి చేరుకున్నారు. పిల్లవాడి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుండటం కుటుంబానికి ఎంతో నైతిక బలం నిచ్చింది. తమ కుమారుడికి కొత్త ఆశను అందించినందుకు కృతజ్ఞతాభివందనాలతో బాలుడి తల్లిదండ్రులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కి హృదయపూర్వక



ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర సమయంలో మాకు సహాయం చేసి, మా పిల్లవాడికి జీవం పోశారు. మేము జీవితాంతం ఆ ఉపకారాన్ని మరువం అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్‌లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలి

## - జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాలు

**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందిస్తున్న సేవల నాణ్యత, పరిసరాల శుభ్రత, మౌలిక సదుపాయాల స్థితి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు, సందర్శనలో కలెక్టర్ బస్టాండ్ చుట్టుపక్కల ప్రాంతాలు, బస్టాండ్‌లోని షాపులు, వేచివుండే ప్రదేశాలు, బాత్రూములు, మరుగుదొడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, లైటింగ్ సదుపాయాలు మరియు ప్రయాణికులకు అవసరమైన ఇతర సౌకర్యాలను వ్యక్తిగతంగా తనిఖీ చేశారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే ధర్మవరం బస్టాండ్‌లో పారిశుధ్య నిర్వహణ ప్రాధాన్యతను పెంచాలని, రోజువారీగా శుభ్రత చర్యలను కచ్చితంగా అమలు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే మరుగుదొడ్లు, బాత్రూములు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబండ్లు ఏర్పాటు చేసి తరచుగా ఖాళీ చేయాలన్నారు, ప్రయాణికులు సౌకర్యంగా కూర్చునే వేచివుండే ప్రదేశాలను పునరుద్ధ రించాలన్నారు, రాత్రివేళల్లో కూడా భద్రత, వెలుగు సౌకర్యాలు మెరుగుపరచాలని సూచించారు, దుకాణాలు, కాంటీన్లు



నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అనే విషయాన్ని క్రమం తప్పకుండా తనిఖీ చేస్తామని ధికారులకు సూచించారు, ప్రజలు ప్రయాణించే ప్రదేశాల్లో శుభ్రత, భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యమని కలెక్టర్ పేర్కొంటూ, ఆర్టీసీ అధికారులు తమ పని తీరు మరింత మెరుగుపరచి బస్టాండ్‌ను ఆదర్శ కేంద్రంగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లలో అక్రమాలను సహించేది లేదు

## మంత్రి సవిత



**అమరావతి, పబ్లిక్ టుడే :** బీసీ హాస్టళ్లు, ఎంజేపీ బీసీ గురుకులాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో కడప జిల్లా పులివెందుల అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణిని విధుల నుంచి సస్పెండ్ చేశామన్నారు. ఆమె అక్రమాలకు పరోక్షంగా సహకరించిన జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారిణిని హెడ్డాఫీసులో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా పులివెందులకు చెందిన అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి బి.జ్యోతిపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. ఆ ఆరోపణల నేపథ్యంలో జాయింట్ డైరెక్టర్ తో విచారణ చేపట్టామన్నారు. ఆ విచారణలో జ్యోతిపై వచ్చిన ఆరోపణలు రుజువు కావడంతో, ఆమె విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆదేశించామన్నారు. ఆ ఆదేశాలకనుగుణంగా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి బి.జ్యోతిని సస్పెండ్ చేస్తూ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జ్యోతి అక్రమాలను అడ్డుకట్ట వేయకుండా, పరోక్షంగా ఆమెకు సహకరించినట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి అంజల దేవిని విధుల నుంచి రిలీవ్ చేస్తూ విజయవాడ హెడ్డాఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. తల్లిదండ్రుల స్థానంలో ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన హాస్టల్ సిబ్బంది అక్రమాలకు పాల్పడడం బాధాకరమన్నారు.. ప్రభుత్వంపై నమ్మకంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను హాస్టళ్లలో విడిచిపెట్టి వెలుతున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసేలా వ్యవహరించడం సరికాదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బీసీ బిడ్డలకు ఆహార, ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందిస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.

# భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అనంతపురం, పబ్లిక్ టుడే:** ఎన్.హెచ్ 544డికి సంబంధించిన భూ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్.హెచ్ 544 డికి సంబంధించిన భూ సమస్యలపై సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డికి సంబంధించి తాడిపత్రి అర్బన్, బుగ్గ, బొడిగానిదొడ్డి, ముచ్చుకోట, కొండాపురం, ఎర్రగుంటపల్లి, తదితర గ్రామాల పరిధిలో పెండింగ్ ఉన్న భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవనాయుడు, నేషనల్ హైవే పిడి తరుణ్ కుమార్, మేనేజర్ మురళీకృష్ణ, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఈవీఎంల గోడౌన్లను తనిఖీ



**ధర్మవరం, పబ్లిక్ టుడే:** ధర్మవరం మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు, ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంతవరకు అరటి ధర తక్కువ కాకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అనంతపురం, పబ్లిక్ టుడే:** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లాలోని అరటి వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, ఉద్యాన శాఖ అధికారులు, తదితరులతో ధర నియంత్రణపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీలైనంతవరకు అరటి ధర తక్కువ కాకుండా చూడాలన్నారు. స్థానికంగా వ్యాపారులు అరటి కిలోకు 6 రూపాయలకు తగ్గకుండా రైతుల నుండి కొనుగోలు చేయాలని, ఎగుమతి దారులు ఇతర దేశాల మార్కెట్ కు కిలో 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసి ఎగుమతి చేయాలని సూచించారు. జిల్లాలో అరటిపంట నాణ్యత పెంచడం ద్వారా ఎగుమతులు మొదలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఫ్రూట్ కేర్ యాక్టివిటీ పై ఉద్యాన శాఖ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణను ఉపయోగించుకోవాలన్నారు. అభ్యుదయ రైతులతో వ్యాపారులు మోడల్ అగ్రిమెంట్ తయారు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కంపెనీ ప్రతినిధులు ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కూడా ముందుకు రావాలని, గోడౌన్స్ అందుబాటులో ఉన్నాయని, వాటిని కోల్డ్ స్టోరేజ్ గా మార్చేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని, అందుకోసం ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి డి.ఉమాదేవి, వ్యాపారస్తులు, ఎగుమతిదారులు, కంపెనీ ప్రతినిధులు, అభ్యుదయ రైతు ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల ఎత్తు, బరువు నమోదులో

# తేడాలుంటే చర్యలు

**- ఐ సీడీఎస్ శాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ ఆనంద్**



**అనంతపురం, పబ్లిక్ టుడే:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ (ఐసిడిఎస్)పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలు 37, సహాయకులు 81, ఇతర డిపార్టుమెంటులో ఉన్న ఖాళీలు అన్ని భర్తీ చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవివై)అమలుపై సెక్టార్ మీటింగ్లను నిర్వహించి శిక్షణ ఇవ్వాలన్నారు. సప్లమెంటరీ న్యూట్రిషన్ ప్రోగ్రాం (ఎస్.ఎన్.పి) కింద ఆలస్యం కాకుండా కోడి గుడ్లను సరఫరా చేయాలన్నారు. తాడిపత్రి, అనంతపురం అర్బన్, సింగనమల పరిధిలో నవంబర్ నెలకు సంబంధించి సరైన సమయంలో గుడ్లను సరఫరా చేయలేదని సిడిపిఓలు తెలపగా, సకాలంలో కోడిగుడ్లను సరఫరా చేస్తే బిల్లు సకాలంలో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఆలస్యం కాకుండా సరఫరా చేయాలన్నారు. ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో లబ్ధిదారుల నమోదు ఒకేవిధంగా ఉండాలని, సీడీపీఓలు, సూపర్వైజర్లు నిత్యం పిల్లల బరువులను పర్యవేక్షించాలన్నారు.

తక్కువ బరువు ఉన్న పిల్లలను ఎన్ఆర్సి (ఎన్ ఆర్ సి)లో చేర్పించాలని, తల్లితండ్రులకు పిల్లల ఆరోగ్యం గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 0-5 ఏళ్లలోపు పిల్లలకు సంబంధించి తీవ్రంగా కుంగిపోయిన (సర్వే స్టూడెంట్) పిల్లలకు సంబంధించి ఈ ఏడాది ఆగస్టులో 4,650 మంది ఉండగా, సెప్టెంబర్ లో 4,934 మంది, అక్టోబర్ లో 2,531 మంది ఉన్నారని, ఆగస్టు నుంచి అక్టోబర్ లోపు ఎందుకు సంఖ్య తగ్గింది అనేది అడిగి తెలుసుకుని, ఇందులో ఏవైనా తప్పులు ఉంటే వారిపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. సివియర్లీ స్టంటెడ్ పిల్లలపై సూపర్వైజర్ లు మానిటరింగ్ చేయాలని, అప్పుడే అంగన్వాడీ వర్కర్లు క్షేత్రస్థాయిలో సీరియస్ గా తీసుకుని పనిచేస్తారన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు తనిఖీలు చేయాలని, అంగన్వాడీ కేంద్రాలకు వెళితే అక్కడ ఏవైనా తేడాలు ఉందా అనేది గమనించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు సంబంధించి ఎందువల్ల సమస్య ఉంది, ఎందువల్ల పురోగతి అవుతుంది అనేది చూడాలన్నారు. ఐసిడిఎస్ పిడి, సిడీపీఓల తనిఖీలలో ఎక్కడైనా వివరాల నమోదులో తేడా వచ్చినా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు, ఎన్ని చోట్ల తేడాలు వచ్చాయి, ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు అనేది ఆరా తీసి, తప్పులు జరిగితే ఎలాంటి దాక్షిణ్యం చూపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు సంబంధించి ఎప్పటికప్పుడు ట్రాకింగ్ ఉండాలని, నెలలో రెండు మూడు సార్లు మానిటర్ చేయాలని, ఎత్తు, బరువు బుక్ లో నమోదు చేయాలన్నారు. తాను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినప్పుడు తప్పులు ఉంటే అంగన్వాడి వర్కర్, సూపర్వైజర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని, సిడిపిఓలపై చార్జ్ మెమో నమోదు చేస్తామన్నారు. పిడి కూడా తనిఖీలలో ఎక్కడైనా తప్పులు ఉంటే సంబంధిత సిబ్బందికి మెమోలు ఇవ్వాలన్నారు. ఒక్కో పిల్లలకు ఒక్కో సమస్య ఉంటుందని, వారికి ఒక్కోరకంగా ట్రీట్ చేయాలని, వచ్చే ఆరు నెలల్లోగా సివియర్ కేసులను నిత్యం మానిటర్ చేస్తూ మీడియం స్థాయికి తీసుకురావాలన్నారు. పిల్లల ఎత్తు, బరువు మెజర్మెంట్ పక్కాగా ఉండాలన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లోగా పాజిటివ్ పురోగతి కనిపించాలన్నారు. ప్రీ స్కూల్ నందు పిల్లల నమోదు తక్కువ లేకుండా అందరు హాజరు అయ్యేలా చూడాలని, సీడీపీఓలు మరియు సూపర్వైజర్లు ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. టిహెచ్ఆర్ (టి హెచ్ ఆర్) డిస్ట్రిబ్యూషన్ లో లోటుపాట్లు లేకుండా సకాలంలో కిట్స్, మిల్క్ మరియు గుడ్లు అన్ని సరపరా చేయాలని కాంట్రాక్టర్స్ కి మరియు డిఎస్ఓని ఆదేశించారు. బాలసంజీవని యాప్ మరియు పోషణ్ ట్రాకర్ అప్లికేషన్స్ లో పిల్లలకు గ్రోత్ ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ప్రాజెక్ట్ వారిగా సూపర్వైజర్స్ గత నెల రోజులుగా ఎంతమంది పిల్లలకు హోం విజిట్స్ నిర్వహించారు అని అందరిని అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల జరిగే రివ్యూ మీటింగ్ లో ఖచ్చితంగా గ్రోత్ కి సంబంధించిన డేటా తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. సిడిపివోలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## గుంతకల్ అంత చెత్తతో నిండిపోయిన స్పందించరా

**- మున్సిపల్ కమిషనర్ను నిలదీసిన వైస్ చైర్పర్సన్ నైరుతి రెడ్డి**



**గుంతకల్లు, పబ్లిక్ టుడే:** పెద్దలు చిన్నపిల్లలు అని తేడా లేకుండా ఎంతో మందిని కుక్కలు కరవడంతో ప్రాణాలు పోతున్న పట్టించుకోరా, చెప్పిన సమస్యలు ఎలాగో పరిష్కరించరు. కనీసం సమస్యలు విన్నవించడానికి అయినా సరైన మైకులు కూడా కొనలేరా అని కొందరు కౌన్సిలర్లు మండిపడ్డారు. గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొందరు కౌన్సిలర్లు సమస్యలపై గలమెత్తారు. కుక్కల సమస్యను పరిష్కరించాలని ప్రతి కౌన్సిల్ సమావేశంలో విన్నవిస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకు పోతుందని ఎటు చూసినా మురికి కాలువలు నిండుకొని దుర్వాసనతో వెదజల్లుతున్నాయని ఎక్కడికెళ్లిన ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కసాపురం పోలీస్ స్టేషన్ కు ఎదురుగా ఉన్నటువంటి రోడ్డు, శంకరనంద డిగ్రీ కాలేజ్ రోడ్డు 33 అడుగులు ఉండటంతో దాని పక్కల ఎంతోమంది ఇంటి నిర్మాణాలు చేపట్టారని ప్రస్తుతం దానిని 80 అడుగుల రోడ్డు చేయాలని అధికారులు చెబుతున్నారని దానిని 33 అడుగుల విధంగానే కొనసాగించాలని కోరారు. డ్రైనేజీ క్లీనింగ్ కొరకు ఉన్నటువంటి కార్మికులు ఎక్కువమంది ఉన్న తక్కువగా ఉన్నట్లు చెబుతున్నారని మిగిలిన వారి జీతాలు ఎవరికీ తెలియకుండా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లు కుమ్మక్కై తీసుకుంటున్నట్లు, ఎప్పుడు చూసినా కార్మికుల కొరత ఉందని సాకులు చెబుతూ తప్పించుకుంటున్నట్లు మండిపడ్డారు. నెలకు ఒకసారి జరిగే సమావేశంలో సమస్యల గురించి మాట్లాడటానికి సరైన మైకులు కూడా లేవని అవి కూడా కొనలేని దౌర్భాగ్య పరిస్థితులలో మునిసిపల్ అధికారులు ఉన్నారని ధ్వజమెత్తారు. మైకుల సరిగ్గా పనిచేయకపోవడంతో కొందరు అధికారులు కౌన్సిలర్లు మైకులు లేకుండా మాట్లాడారు. ఇదిలా ఉండగా మైకులు సరిగ్గా పనిచేయకపోవడంతో పని చేస్తున్నవి కొన్ని అందివ్వడానికి మున్సిపల్ సిబ్బంది అటు ఇటు తిరుగుతూ నానా అవస్థలు పడ్డారు.

## ఘనంగా రాష్ట్రస్థాయి జూడో పోటీలు ప్రారంభం

**ధర్మవరం, పబ్లిక్ టుడే:** 69వ ఆంధ్రప్రదేశ్ ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్షిప్ (2025-26) కు చిగిచెర్ల ప్రభుత్వ జెడ్.పి . హై స్కూల్ వేదికగా శుక్రవారం నాడు అండర్-14 మరియు అండర్-19 విభాగాలకు చెందిన బాల, బాలికల రాష్ట్రస్థాయి జూడో పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ రాష్ట్రస్థాయి పోటీలను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై అధికారికంగా ఆరంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ "సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగడానికి కావాల్సిన అన్ని అవకాశాలు, సమృద్ధిగా వసతులు కల్పించడమే మా లక్ష్యం. క్రీడాకారులకు ఏ విధమైన సహాయం కావాలన్నా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. అలాగే క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కోసం రాష్ట్రారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు అందించిన లక్ష రూపాయలను హరీష్ బాబు నిర్వహులకు బహూకరించారు. పోటీల నిర్వహణలో సాయిసత్యసాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కీలక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన వందలాది మంది యువ క్రీడాకారులు జూడో విభాగంలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు పాల్గొంటున్నారు. అత్యుత్తమ ఆటతీరు కనబరిచిన విజేతలకు చివరి రోజున మెడల్స్, సర్టిఫికేట్లు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు



తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మహబూబ్ భాష, ఎంపీడీవో సాయి మనోహర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మాజీ జెడ్పీ చైర్మెన్ ఓబిరెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ తిమ్మారెడ్డి, స్టేట్ అబ్జర్వర్ జయ సింహా, జిల్లా స్కూలు గేమ్స్ కార్యదర్శుల శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.